జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

ఆది వారం | 20.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృథ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-30 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak



ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064 -104

Anti-Corruption Bureau, Telangana State
అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం
రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034
ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126
ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in

## తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు

# మల్లు స్వరాజ్యం ఇకలేరు

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత, నేడు నల్లగొండలో అంత్యక్రియలు



**హైదరాబాద్, మార్చి 19 అక్షర వెలుగు డెస్క్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, స్వాతంత్ర సమరయోధురాలు మల్లు స్వరాజ్యం హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రిలోచికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో భీమిరెడ్డి రామిరెడ్డి, చొక్కమ్మ దంపతులకు 1931వ సంవత్సరంలో జన్మించారు. 1945- 46 వ సంవత్సరంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం సర్కారును ముచ్చెమటలు పట్టించారు. 1947- 46 వ సంవత్సరంలో స్వరాజ్యం ఇంటిని దగ్ధం చేశారు. సాయుధ పోరాటంలో అదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో పని చేశారు. నాడు దొరల దురహంకారాన్ని పాటల ద్వారా చైతన్య పరిచారు. మహిళ కమాండర్ గా పని చేసిన మల్లు స్వరాజ్యాన్ని పట్టిస్తే పదివేల రూపాయలు బహుమతి ఇస్తామని నైజాం ప్రభుత్వం ప్రకటించడం విశేషం. ఆంధ్ర మహాసభ పిలుపుతో తన పొలంలో పండిన వరి ధాన్యాన్ని పేదలకు పంచిపెట్టారు మల్లు స్వరాజ్యం. వీరి భర్త మల్లు వెంకటనర్సింహారెడ్డి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారు. మల్లు స్వరాజ్యం ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. 1978 నుండి 83 వరకు మొదటి దఫా, రెండవ దఫా 1983 నుండి 84 వరకు రెండోసారి ఎమ్మెల్యేగా సీపీఎం పార్టీ తరపున పనిచేశారు. మిర్యాలగూడ పార్లమెంటుకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకురాలిగా పనిచేశారు. మల్లు స్వరాజ్యానికి ఇద్దరు కుమారులు, ఒక కుమర్తె సంతానం. కాగా ఆమె భర్త మల్లు వెంకటనర్సింహారెడ్డి అనారోగ్యంతోనే 2004, డిసెంబర్ 25న కన్ను మూశారు.

మల్లు స్వరాజ్యం అంత్యక్రియలు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతాయని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి వివరించారు. ఆది నుంచి మొదలుకొంటే మొన్నటి వరకు ప్రజా సమస్యలపై నిరంతం పోరాడిన వీరవనిత మల్లు స్వరాజ్యం ఆస్పత్రిలో మృత్యువుతో కూడా పోరాటం చేసి చికిత్స పొంతుదుతూ శనివారం తుదిశ్వాస విడిచారు.



## ఇకపై దేశ రాజదానిలో యుద్ధం చేస్తాం



**హైదరాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులతో అత్యవసర భేటీ ఏర్పాటు చేశారు. ఇందులో స్పీకర్, ఎమ్మెల్సీ కవిత, ఎంపీ సంతోష్ పలువులు మంత్రులు ఉన్నారు. తెలంగాణలో ముందస్తు ఎన్నికల ప్రచారం నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో అత్యవసర భేటీ అయినట్లు విశ్వసనీయ సమచారం. కేసీఆర్ నుంచి ఫోన్ రావడంతో మంత్రులందరూ ఫామ్‌హౌజ్‌కు క్యూ కట్టారు.
భేటీలో పాలనా పరమైన అంశాలపై చర్చ చేశారు. 21న తెలంగాణ భవన్‌లో టీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశం జరుగుతన్నదని సమాచారం. అదే రోజు వరి కొనుగోళ్లపై విస్తృత చర్చ జరుపుతారు. ధర్నాలు, నిరసన కార్యక్రమాలు ఉంటాయని ప్రకటన చేశారు. అదే రోజు సీఎంతో పాటు మంత్రుల బృందం ఢిల్లీ పర్యటన చేస్తారని తెలుస్తుంది. టీఆర్‌ఎస్ పార్టీ శాసనసభ పక్ష సమావేశం జరపాలని ముఖ్యమంత్రి, టీఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్‌ల అధ్యక్షులు, రైతుబంధు సమితుల జిల్లా అధ్యక్షులు తృనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్రంలో యాసంగి వరి ధాన్యాన్ని కేంద్రప్రభుత్వం కచ్చితంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా, ఆందోళన నిరసన కార్యక్రమాలకు ఈ సమావేశంలో రూపకల్పన చేయనున్నారు.

## నిరుద్యోగులకి తీపి కబురు

### వయోపరిమితి పెంచుతూ ఉత్తర్వులు జారీ..

**హైదరాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల భారీగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగాలు భర్తీ అయ్యే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల భారీగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగాలు భర్తీ అయ్యే అవకాశం ఉంది. ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఇదే మంచి అవకాశం భావిస్తున్నారు. ఇక ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే అన్ని శాఖల నుంచి ఖాళీల వివరాలను తీసుకునే పనిలో నిమగ్నమైంది. ఏ క్షణంలోనైనా ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. అయితే ఉద్యోగాల నోటిఫికేషన్‌లు విడుదల చేసే ముందు వయో పరిమితి గురించి అందరిలో అనుమానాలు నెలకొన్నాయి. తాజాగా ప్రభుత్వం వయోపరిమితి పెంచుతూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. 80వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేస్తామని శాసనసభ వేదికగా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్.. వయో పరిమితిని పెంచుతామని స్పష్టం చేశారు. అందుకు అనుగుణగా సాధారణ పరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగ నియామకాలకు గరిష్ఠ వయో పరిమితిని పదేళ్లపాటు పెంచింది. దీంతో 34 ఏళ్లుగా ఉన్న గరిష్ఠ అర్హత వయస్సు 44 ఏళ్లకు పెరిగింది. గరిష్ఠ వయో పరిమితి పెంపు రెండేళ్ల పాటు వర్తిస్తుంది. ఉత్తర్వులు జారీ అయిన రోజు నుంచి రెండేళ్ల పాటు అంటే 2024 మార్చి 18 వరకు ఈ వెసులుబాటు ఉంటుంది. అయితే యూనిఫాం సర్వీసులైన పోలీసు, అగ్నిమాపక, జైళ్లు, అటవీశాఖ ఉద్యోగాలకు మాత్రం గరిష్ఠ వయో పరిమితి పెంపు వర్తించదు. పాత పద్ధతిలోనే కొనసాగుతాయి.

కిచకిచమంటూ ప్రేమతో అరుస్తూ, ముక్కున పీచు పట్టుకుని ఆత్మీయుల్లా ఇంట్లోకి వచ్చే పిచ్చుకలు మచ్చుకైనా ఎక్కడా కనపడటం లేదు. రివ్వురివ్వున ఎగిరే ఆ పిట్టలను చూస్తే అందిరికీ ఆనందమే. చెట్లన్నీ ఆ గిజిగాడి గూళ్లతో ఎంతో అందంగా కనిపించేవి. పర్యావరణానికి మేలు చేసే పిచ్చుకలు ఏమైనట్లు?.. వాటిని కాపాడుకోవాలంటే ఏం చేయాలి? ఈ రోజు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా తెలుసుకుందాం..

**ప్రపంచ పిచ్చుకల దినోత్సవం మార్చి 20**

# కనుమరుగౌతున్న పిచ్చుకలు





### అతడి నిలయం... పిచ్చుకలకు ఆవాసం..

**కరీంనగర్, మార్చి 19 (అక్షర వెలుగు):** పిచ్చుకలు ఒకనాడు పంట చేలల్లో, పల్లె ముంగిళ్లలో, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసేవి. నాడు గ్రామాల లోని ఇళ్ల ముంగిట ఇవి గుంపులుగా వాలడం ఏదో అలికిడి అవగానే తుర్రుమని ఎగరడం వంటి దృశ్యాలు సందడిగా చూడముచ్చటగా ఉండేవి. ఎన్నో తరాలకు పిచ్చుకలు ప్రియమైన నేస్తాలు. రోజురోజుకు వీటి సంఖ్య తగ్గిపోతుం డటంతో అంతరించే పక్షుల జాబితాలో చేరుతున్నాయి.

#### ప్రకృతిని పరిరక్షించుకుందాం అంటున్న పక్షుల ప్రేమికుడు

పల్లెలు... పట్టణాల్లో సెల్‌ఫోన్ల వినియోగం పెరిగిపోవడం వల్ల పక్షిజాతి మనుగడ ప్రశ్నార్థకమైంది. సెల్‌ఫోన్ తరంగాల వల్ల పిచ్చుకలు గతి తప్పి... గమ్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. విశాల ప్రపంచంలో బతకదారిలేక పిట్టలు రాలిపోతున్నాయి. పిచ్చుక కష్టాన్ని చూసిన ఓ పక్షి ప్రేమికుడు చలించిపోయాడు. పిచ్చుకలను బతికివ్వడానికి తన వంతుగా ఏమి చేయొచ్చనే అతనికొచ్చిన ఓ ఆలోచన... ఎన్నో పిచ్చుకలకు బతుకునిచ్చింది. ఆ ఆలోచన ఏంటి... అది పక్షులకు వరంగా ఎలా మారిందో చూడండి. పట్టణ ప్రాంతాల్లో రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతోంది. ప్రజలు ఇష్టారాజ్యంగా చెట్లను నరికివేస్తుండటం వల్ల పిచ్చుకలు కనిపించడం గగనమైపోయింది. కరీంనగర్ కిసాన్‌నగర్‌కు చెందిన అనంతుల రమేశ్.. ఈ విషయాన్ని గమనించి పిచ్చుకలు ఎందుకు కనుమరుగవుతున్నాయో తెలుసుకున్నాడు. ఎలాగైనా సరే వాటిని కాపాడాలనుకొని ఓ నిర్ణయానికి వచ్చాడు. వాటికి ఇష్టమైన ఆహారం, అనుకూలంగా ఉండే వాతావరణం కల్పించాడు.

#### ఖాళీ నూనె డబ్బాతో మరో ప్రయత్నం

పిచ్చుకలు ఎక్కువగా రావడం గమనించిన రమేశ్... మరో కొత్త ఆలోచనతో ముందుకొచ్చాడు. ఖాళీ నూనె డబ్బా తీసుకొని నాలుగు వైపులా కట్ చేశాడు. ఈ నాలుగు కొసలను కొంచెం వంచి అందులో గింజలు వేశాడు. మధ్యలో నీరు పోసి పక్షుల దాహం తీర్చేందుకు వినూత్న ప్రయత్నం చేశాడు.

#### గూడు కోసం గడ్డి, తినేందుకు గింజల ఏర్పాటు, కాసిన్ని గింజలూ, గుక్కెడు నీళ్లు

తన ఇంటి వద్దే పిచ్చుకల కోసం అవసరమైన గింజలు, నీరు, వరి గొలుసులను ఏర్పాటు చేశాడు. అలాగే పిచ్చుకలు గూళ్లు కట్టుకోవడానికి వీలుగా గడ్డిని అందు బాటులో ఉంచాడు.

అంతరించి పోతున్న పిచ్చుకలను కాపాడేందుకు నేనో చిరు ప్రయత్నం చేస్తున్నాను. మొదట్లో ఒకటి రెండు పక్షులు మాత్రమే వచ్చేవి. కానీ ప్రస్తుతం వాటి సంఖ్య చాలా పెరిగింది. రోజూ ఉదయం పిచ్చుకల గుంపు చూస్తే... చాలా ఆహ్లాద కరంగా అనిపిస్తుంది.
**- అనంతుల రమేశ్**

#### ఇలా రక్షించుకుందాం..

కిటికీలు, వెంటిలేటర్, డాబాలు, చెట్లు, వరండాల్లో కృత్రిమ గూళ్లను ఉంచి వాటికి ఆశ్రయం కల్పించడం ద్వారా కొంతవరకు వాటిని సంరక్షించవచ్చు. ఇంటి బయటా, బాల్కనీ, మేడపైన గుప్పెడు జొన్నలు, సజ్జలు, బియ్యం, గోధుమలు వంటి ధాన్యాలను వెదజల్లి వాటి ఆకలిని తీర్చండి. పాఠశాల, కార్యాలయాలు, ఇళ్లు, పార్కులు, సినిమా హాళ్లలో చిన్న నీటి తొట్టెల్లో నీళ్లు పోసి ఉంచండి. ఈ నీటి తొట్లను రసాయనాలు కలిసిన సబ్బులు, సర్ఫ్‌లతో శుభ్రం చేయకూడదు. ఇంటి ఆవరణలో, ప్రభుత్వ ఆఫీసుల్లో, ఇతర ప్రదేశాల్లో చెట్లను పెంచండం వల్ల వీటిని రక్షించుకోవచ్చు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## వివేక్ కు ఈ ప్రాంతంలో తిరిగే అర్హత లేదు



**మందమర్రి, మార్చి 19 (అక్షర వెలుగు):** మాజీ ఎంపీ, బిజెపి నేత గడ్డం వివేక్ రాజకీయ అజ్ఞాని అని, అతను చెన్నూరు నియోజకవర్గానికి, ఈ ప్రాంత ప్రజలకు, కార్యకర్తలకు ఒరుగవెట్టింది ఏమీలేదని టిఆర్ఎస్ నాయకులు ఆకారం రమేష్ ఘాటుగా విమర్శించారు. శనివారం మందమర్రి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాల వేలం మీద అతని వైఖరిని వెల్లడించాలని, లేనిపక్షంలో ఈ ప్రాంతానికి వస్తే ఖచ్చితంగా అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. గత 15సంవత్సరాలుగా ఆయనతో తిరిగిన తనను ఒక్కరోజు పట్టించుకున్న పాపాన పోలేదని, కొత్త కొత్తగా వివేక్ తో తిరుగుతున్న నాయకులు, కార్యకర్తలు మీ రాజకీయ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. రాజకీయంగా బాల్క సుమనన్న సీనియర్ అని, చిన్న వయస్సులోనే పార్లమెంట్ సభ్యుడిగా, ప్రస్తుతం శాసనసభ సభ్యుడిగా నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని, కార్యకర్తల్లో ఉన్న పట్టును చూడాలని, తాజాగా ఎమ్మెల్యే బాల్క సుమన్ అసెంబ్లీలో మాట్లాడిన మాటలే అబివృద్ధి పై ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, వ్యాపారం కోసం పని చేసే గడ్డం వివేక్ వెంట ఎవరు ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు నడిగొట్ల నరేందర్, సీపెల్లి సాగర్, రతన్, కత్తి రమేష్, వెంకటేష్, సుంకరి శ్రీనివాస్, రాంబో, శ్రావణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### పాంబండ రామస్వామి పుణ్యక్షేత్రం జాతర గోడపత్రిక విడుదల



**వికారాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ప్రసిద్ధి గాచిన పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కొలువై ఉన్న పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఉగాది బ్రహ్మోత్సవాలు మార్చి 23 నుండి ఏప్రిల్ 2 వరకు జరగబోయే మహా జాతర (పెద్ద జాతర )గోడ పత్రికను పరిగి శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ ఘణపురం రాములు,దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**వికారాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా, పరిగి మండల పరిధిలోని రాపోల్, జాఫర్ పల్లి, కాల్లాపూర్, సయ్యద్ మల్కాపూర్, సయ్యద్ పల్లి, తొండపల్లి, యాజాజిగూడం, చిట్యాల, రాఘవాపూర్ గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డిస్కం ఏఈ ఖాజాబాబు తెలిపారు. రాపోల్‌లోని 33/11 విద్యుత్ సబ్ స్టేషన్, మిషన్ భగీరథ విద్యుత్ పనులు జరుగుతున్నందున ఆయా గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

### ఇప్పటికే మంజూరైన రోడ్డుకు... నిరసన దీక్ష చేయడం విడ్డూరం: కౌన్సిలర్ గోపగళ్ళ మహేందర్



**ఇబ్రహీంపట్నం, మార్చి 19 (అక్షర వెలుగు):** ఇప్పటికే ప్రభుత్వం ద్వారా రోడ్డు మంజూరై టెండరు పనులను కాంట్రాక్టర్ అప్పజెప్పడం కూడా జరిగిపోయిందని,కాంట్రాక్టు పరంగా టెక్నికల్ పనులు కూడా రెండు మూడు రోజుల్లో పూర్తయి రోడ్డు పనులు ప్రారంభం అవుతున్న దశలో,ఈవిదంగా రోడ్డు వెయ్యబోతున్న దానికి నిరసన దీక్ష చేయడం చాలా విడ్డూరంగా ఉందని కౌన్సిలర్ గొపగళ్ళ మహేందర్ ఆవేదన వ్యక్తం జేశారు.మండలంలోని అదిబాట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్లో తెరాస నాయకులు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మహేందర్ మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితమే రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ చేతులమీదుగా ఈ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగిందని,ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేయడంతో రోడ్డు పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం కూడా అయిపోయి,రోడ్డు టెక్నికల్ పనులు జరుగుతున్నాయని, రెండు మూడు రోజుల్లో తప్పనిసరిగా పనులు మొదలవుతాయని తెలిపారు.కేవలం కొంతమంది గిట్టనివాళ్లు, అభివృద్ధిని అడ్డుకునే వాళ్ళు అభివృద్ధి కాకుండా నిరసన దీక్షలు చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్ళు దేనికి దీక్ష చేస్తున్నారో వాళ్ళకే తెలవాలని,ఇప్పటికే మంజూరై మొదలు కాబోతున్న పనులకు దీక్ష చేయడం పట్ల స్థానిక ప్రజలు కూడా ఆశ్చర్యానికి లోనవుతున్నారన్నారు.అసలు ఆ రోడ్డుకు గత పాలకుల వైఫల్యం వల్లే ఈ దుస్థితి వచ్చిందని,డ్రైనేజీ కోసం,నల్ల కలెక్షన్ కోసం రోడ్డును గోతులుగా తీసి అలాగే వదిలిపెట్టి, గుంతలమయంగా మార్చాలని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలో వందశాతం అభివృద్ధి పనులు, తాము వచ్చాకనే జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కూడా అహర్నిశలు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పుడు కొత్తగా వేయబోయే రోడ్డు అందరికీ అనుకూలంగా ఉంటుందని,ఇప్పుడున్న రోడ్డు కంటే కూడా వెడల్పుగా సుమారు 35 ఫిట్ల వెడల్పు, సుమారు రెండు కిలోమీటర్ల మేర పొడవు వేయడం జరుగుతుందని తెలిపారు. తెరాస మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ ఏర్పడిన నాటి నుండి తెరాస హయాంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించే పనులలో భాగంగా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామని, మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చి దిద్దాలని స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చూసి ఓర్వలేక, తెరాస ప్రభుత్వానికి పేరు రావడం ఇష్టం లేని కొంతమంది గిట్టనివాళ్లు ఈ విధంగా చిల్లర రాజకీయాలు చేయడం చాలా బాధాకరమని, ఇక ముందు ఇలా చేస్తే సహించేది లేదని తెరాస నాయకులు ముక్కెర నారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెరాస ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య,కౌన్సిలర్లు గోప్పగళ్ళ మహేందర్,కోలా నాగేష్ తెరాస ప్రధాన నాయకులు ముక్కెర నారాయణ,తెరాస యూత్ జనరల్ సెక్రెటరీ జీ విద్యాసాగర్,8వ వార్డు తెరాస ఉపాధ్యక్షులు పవన్ గౌడ్, తెరాస నాయకులు సంతోష్, కాకి మహేష్, రాకేష్,మల్లేష్, సాయి భారత్ గౌడ్,షోయబ్ శ్రీధర్ ఇతర తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సంతాపం



వికారాబాద్ మార్చి 19 అక్షర వెలుగు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజి ఎమ్మెల్యే, మల్లు స్వరాజ్యం మృతి పట్ల పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత మల్లు స్వరాజ్యం హైదరాబాద్ లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. నమ్మిన సిద్ధాంతాలను చివరి శ్వాస వరకు పాటించిన గొప్ప నాయకురాలని, రెండు సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై విశేష సేవలు అందించారని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు..

## ఐక్య పోరాటాలతో సంస్థను రక్షించుకుందాం



**మందమర్రి, మార్చి 19 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సర కాలంగా రైతులు దీర్ఘకాలిక పోరాటాలు చేసి, నల్ల చట్టాలని వెనక్కు తీసుకునేలా చేయడంలో విజయవంతం అయ్యారని, అదేవిధంగా కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్ని యూనియన్లు ఏకమై పోరాటాలు చేయడం వల్లనే ఇప్పటికీ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, కార్మికుల హక్కుల కోసం, ప్రభుత్వ బొగ్గు పరిశ్రమలను రక్షించుకోవడం కొరకు కార్మిక సంఘాలన్నీ తమ జెండాలు పక్కన పెట్టి, ఏకమై ఐక్య పోరాటాలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గోపాల్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య లు పిలుపు నిచ్చారు. సింగరేణి సంస్థ మందమర్రి ఏరియాలోని మందమర్రి ఏరియా లోని కాసిపేట 1గనిలో శనివారం సిఐటియు, ఏఐటీయూసీ ఆద్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చి 28,29న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో, సింగరేణిలో కార్మికులు సైతం పాల్గొని, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగానే సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలు అయినా అలవెన్సులు ఐటి మాఫీ, సొంతింటి పథకం, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల పెంపు వంటి సమస్యలను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇలాంటి అనేక డిమాండ్ల సాధన కోసం బొగ్గుగని కార్మికులు ఈ సమ్మె తో తమ నిరసన తెలియజేసి, యాజమాన్యానికి, ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలన్నారు. అదేవిధంగా పదకొండవ వేతన ఒప్పందంపై సైతం సమ్మె ప్రభావం ఉంటుందని, కావున చాలా ప్రాముఖ్యత గల ఈ సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో విపరీతంగా పెరుగుతున్న ధరల వలన ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటే కార్పొరేట్లు మాత్రం లాభాలు గడిస్తున్నారని, సంస్థకు ఉత్పత్తి ముఖ్యమే కానీ అసలు సంస్థకు కొత్త గనులు లేకపోతే మనుగడ ఎలా సాగుతుందని ప్రశ్నించారు. టిబిజికేఎస్ యూనియన్ సైతం సమ్మెకు మద్దతు తెలుపుతున్నందున, కార్మికులు ఎలాంటి అపోహలకు పోకుండా, ప్రతి ఒక్కరూ సమ్మె విజయవంతానికి కృషి చేయాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఐలయ్య, ఆరిఫ్, ఏఐటియుసి నాయకులు చిప్ప నర్సయ్య, దాగం మల్లేష్, బి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి.

**భద్రాద్రి కొత్తగూడెం, మర్చి 19(అక్షర వెలుగు ):** పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పినపాక నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కొర్స ఆనంద్ గారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు వారి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ గ్రూపు రాజకీయాలకు అతీతంగా పని చేయాలి ప్రతి ఒక్క బూత్ ఎన్రోలరు 200 సభ్యత్వాలు పూర్తిచేసి తమకు ఇచ్చినటువంటి బాధ్యతలను నిర్వర్తించాలని కాంగ్రెస్ పార్టీ యొక్క కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఉంటుంది అని ఉన్నది అతికొద్ది సమయం కావున ఈ నెల 28లోగా బూత్ ఎన్రోలర్ లకు ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల నాయకులు గీద సాయి పొనుగోటి చందర్ రావు యూత్ మండల అధ్యక్షులు చందా వరప్రసాద్ మండల మహిళా నాయకురాలు గొంది రాధ కట్టం సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటేషన్ వస్తువులు, బ్లీచింగ్ పౌడర్ అందజేత



**మందమర్రి, మార్చి 19 (అక్షర వెలుగు):** మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో(మోడల్ స్కూల్) బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం శానిటేషన్ వస్తువులు, బ్లీచింగ్ పౌడర్ ను టిఆర్ఎస్ యువ నాయకులు ఏల్పుల కిరణ్ కుమార్, మిత్ర బృందం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి మున్సిపల్ కమిషనర్ గాదె రాజు, పట్టణ ఎస్సై లింగంపల్లి భూమేష్ లు హాజరై, పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణ కు శానిటేషన్ వస్తువులు, బ్లీచింగ్ పౌడర్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలకు ఉపయోగకరమైన శానిటేషన్ వస్తువులను బాల్క పౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన ఏల్పుల కిరణ్ కుమార్, అతని మిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఏల్పుల కిరణ్ మాట్లాడుతూ, ఆదర్శ పాఠశాలకు అవసరమైన శానిటేషన్ వస్తువులు, బ్లీచింగ్ పౌడర్ సంవత్సరం పాటు బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్బర్ల మల్లేష్, బొద్దున విజయ్ కుమార్, కంది రాజేశ్, సంతోష్ చారి, ఏల్పుల నోయెల్, మామిడాల క్రాంతి, రోహిత్, అటికేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం, మర్చి 19 (అక్షర వెలుగు):** పినపాక మండలం, సింగిరెడ్డి పల్లి గ్రామ పంచాయితీ, మద్దులగూడెం గ్రామం, నిరుపేద కుటుంబానికి చెందిన పండా పుల్లయ్య(65) ఉపాధి హామీ పనికి వెళ్లి వస్తూ హఠాత్తుగా గుండెపోటుతో మరణించినారు. ఆ నిరుపేద కుటుంబానికి మద్దులగూడెం గ్రామ యువకులు దహన సంస్కారాలకోసం 5300 రూపాయలు వారి కుమారులకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాయం హనుమంతరావు, గుడిబండి మధుసూదన్ రెడ్డి, సింహాద్రి హనుమంత్, కొరస కిరణ్, దడిగల సత్యం, కొరస రవి, సాయిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**మందమర్రి, మార్చి 19 (అక్షర వెలుగు):** మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామపంచాయతీలో ఎన్ఆర్ఈజిసి నిధుల ద్వారా 8లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులు శనివారం ప్రారంభించడం జరిగింది. సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల జడ్పిటిసి వేల్పుల రవి, మండల ఎంపిపి గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య లు హాజరై, రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషితో మండలంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కర్ర స్వరూప రాజయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవరావు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు గ్రామాన్ని సందర్శించిన మిషన్ భగీరథ డి ఈ సుబ్రహ్మణ్యం

సమస్యలను మిషన్ భగీరథ డి ఈ సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకెళ్లినా యువజన కాంగ్రెస్ పరిగి మండల అధ్యక్షులు నాగవర్ధన్



**వికారాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రాపోల్ గ్రామాన్ని మిషన్ భగీరథ డి ఈ సుబ్రహ్మణ్యం సందర్శించారు. శుక్రవారం రాపోల్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని ఇప్పటికీ గ్రామంలో నల్ల కనెక్షన్ ఇవ్వలేని ఇండ్లు చాలా ఉన్నాయని ఇప్పుడు వేసవికాలం కాబట్టి రోజురోజుకు నీటి కొరత తీవ్రంగా పెరుగుతుంది. కాబట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం చాలా ఉందని గతంలో కాంట్రాక్ట్ దృష్టికి తీసుకెళ్లిన ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని యువజన కాంగ్రెస్ పరిగి మండల అధ్యక్షులు నాగవర్ధన్ అన్నారు. అలాగే సమస్యను డి ఈ సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకెళ్లడం తో మరియు వార్తాపత్రికల్లో రావడంతో డి ఈ స్పందించి శనివారం రాపోలు గ్రామాన్ని సందర్శించి ఇప్పటివరకూ పూర్తిగా నల్లా కనెక్షన్ ఇవ్వని ఇళ్ళ సంఖ్య అలాగే ఏక్కడ ఏక్కడ సమస్యలు ఉన్నాయో గ్రామం లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి గ్రామానికి రప్పించి,సోమవారం రోజున పనులు ప్రారంభించి పూర్తిగా సమస్యలు పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్




**వికారాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్‌ని పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి అనంతరం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఉద్యమాలకు మారుపేరుగా గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ ఉద్యమంలోనే కీలక పాత్ర పోషించింది. కేసీఆర్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికే 8 సంవత్సరాలు గడుస్తున్నా గిరిజనుల రిజర్వేషన్ పెంచుతామని చెప్పి కాలక్షేపం చేస్తున్నారని నామకరణానికి మాత్రమే గ్రామ పంచాయతీ పెట్టారని, మా తండాలో మా రాజ్యం అనే నినాదం తోటి 1997 లోనే లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం మొదలుపెట్టిన ఉద్యమం నేడు తండా గ్రామపంచాయతీ గా చేయడం జరిగిందన్నారు. పంచాయతీలుగా నామకరణం మాత్రమే చేశారు. మాకు రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు 6 నుండి 12 శాతం రిజర్వేషన్ వెంటనే పెంచాలని మరియు నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గోపాల్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రాథోడ్, జిల్లా కమిటీ సభ్యుడు అంబర్ సింగ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం కుల్కచర్ల మండల అధ్యక్షుడు ప్రకాష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కమిటీ నాయకులు రాజు నాయక్, హన్మా నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు : కొప్పుల అనిల్ రెడ్డి



**వికారాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండల కేంద్రంలోని బొర్రెంక తాండా మరియు లవుడియా నాయక్ తాండాలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ 5 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా తెలంగాణ రాష్ట్ర యువ నాయ కులు కొప్పుల అనిల్ రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లకు పూజలు చేసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తండాల అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేస్తుందని అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని వాటిని ప్రతి గ్రామ పంచాయతీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సత్య హరిచందర్,జడ్పీటీసీ రాందాస్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ,చౌడాపూర్ తెరాస మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్,ఎం పిటీసి, కో ఆప్షన్ సభ్యులు జుబేర్,తెరాస సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు అండగా ఇన్సూరెన్స్ సదుపాయం

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.



**వికారాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామానికి చెందిన అలంపల్లి సుధాకర్ ఇటీవలే ప్రమాదవశాత్తు చనిపోవడంతో అతనికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా వర్తించిందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శనివారం మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సందర్శించి వారికి 2 లక్షల రూపాయల చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూ. 2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ నిఖిలలి



**వికారాబాద్, మార్చి 19 (అక్షర వెలుగు):** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా, పరిగి పురపాలక సంఘ పరిధిలోగల జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలను, ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ నిఖిల సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో డైనింగ్ హాల్, వాష్ రూమ్స్, తరగతి గదులకు తక్షణమే టెండర్ల ద్వారా పనులు ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ డి ఈ ఓ రేణుక దేవి తెరాస సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు కృష్ణా రెడ్డి, కనకాచారి, కిష్టయ్య, అధ్యాపక బృందం, ఎమ్మార్వో విద్యాసాగర్, పాఠశాలల చైర్మన్లు రాజు, వెంకటేష్ , తెరాస నాయకులు దోమ శ్రీశైలం తదితరులు పాల్గొనడం జరిగింది.

## రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 19 (అక్షర వెలుగు):** ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నందు రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కంటి చూపు సమస్యలతో బాధపడుతు కంటి ఆపరేషన్ పూర్తి చేసుకున్న 401 మందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ట్రస్ట్ చైర్మన్ శ్రీ రేగా కాంతారావు గారు వారి చేతుల మీదుగా వృద్ధులకు కళ్ళజోళ్ళ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె సమస్యతో బాధపడుతున్న ఐదేళ్ల చిన్నారికి ఆర్థిక సహాయం



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 19 (అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పొట్లపల్లి ఎస్సీ కాలనీ కి చెందిన వల్లెపోగు లాస్య గత కొన్ని రోజులుగా గుండె సమస్యతో బాధపడుతుంది. అని విషయం తెలుసుకున్న శ్రీమన్నారాయణ సేవ సంస్థ ఆధ్వర్యంలో దాతలును అడిగి ఆమెకు పండ్లు 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొప్పుల సంపత్, పంతం నాగరాజు, రావణ, దేవమ్మా,తదితరులు పాల్గొన్నారు.

## వంట నూనె ధరలను నియంత్రించాలి




**మందమర్రి, మార్చి 19 (అక్షర వెలుగు):** రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని కారణంగా చూసి వ్యాపారస్తులు వంటనూనెల ధరలు విపరీతంగా పెంచుతున్నారని, వెంటనే ప్రభుత్వాలు వంటనూనెల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలా నియంత్రించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ చెన్నూరు శాసనసభ నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది ముల్కల కనకయ్య డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వలన బీద, మధ్యతరగతి ప్రజలు కొనే పరిస్థితి లేదని, పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వంట నూనెల ధరలు నియంత్రించాలని, లేని పక్షంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## కరోనా కట్టడికి టీకా తప్పనిసరి

### ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య నేత



**మునుగోడు, మార్చి 19 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం పలివెల గ్రామంలో కరోనా కట్ట డికి టీకా తప్పనిసరి , జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాక్సిన్ ప్రారం భం చేసిన ఎంపీటీసీల ఫోరం మండల అధ్య క్షుడు చెరుకు కృష్ణయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 14 ఏండ్ల లోపు పిల్లలకు టీకాలు వేయించాలి అన్నారు రు కరోనా ఇక లేదని కొందరు అనుకుంటున్నారు కానీ వైరస్ ప్రభావం తగ్గింది తప్ప ప్రమాదం పొంచి ఉన్నదని ఆయన అన్నారు థర్డ్ వే లో కరోనా ప్రభావం చూపలేదు కాబట్టి వ్యాక్సిన్ అవసరం లేదన్న నిర్లక్ష్య ధోరణి వద్దని చెప్పారు, ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ పూల వెంకటేశం మాట్లాడుతూ కరోనా కట్టడి లో ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందజేస్తున్న ఘనత తెలంగాణకు దక్కుతుందని అన్నారు కొత్త వ్యాక్సిన్ కోసం అన్ని దేశాలు హైదరాబాద్ వైపే చూస్తున్నాయని చెప్పారు దేశంలో మూడు వ్యాక్సిన్లు వస్తే వాటిలో రెండు హైదరాబాద్ నుంచి రావడం గర్వకారణమని అన్నారు అందులో మొదటిది భారత బయోమెట్రిక్ నుంచి రెండోది బయోలాజికల్ ఈ లిమిటెడ్ నుంచి వచ్చిందని గుర్తు చేశారు తాజాగా 12 14 ఏళ్ల లోపు పిల్లల కోసం కార్ బి వ్యాక్సిన్ బయోలాజికల్ ఈ సంస్థ అందుబాటులోకి తెచ్చింది అని అన్నారు టీకా పై నిర్లక్ష్యం తగదు ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అన్న గంటి కృష్ణ చెరుకు సునీత పంతంగి సుమలత ప్రధానోపాధ్యాయులు ఎండి రఫీక్ ఉపాధ్యాయులు ఏఎన్ఎం రాధా, సంధ్యారాణి ఆశా వర్కర్లు వరలక్ష్మి ధనలక్ష్మి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## దండువాణి కుంట తండా ప్రభుత్వ పాఠశాల గదిలో చిత్రలేఖనాలు

### అభ్యసనం పట్ల అభిరుచి, ఆసక్తిని పెంపొందించేలా చేస్తున్నాయి




**అందోల్, మార్చి 19(అక్షర వెలుగు):** నియోజకవర్గం టేక్మాల్ మండలంలోని షాబాద్ గ్రామ పంచా యతీలో దండువాణి కుంట తండాలో ప్రభుత్వ పాఠశాలలో ఒకే గదిలో విద్యార్థులకు అబ్బు రపరచే విధంగా భారత దేశ పటం, తెలంగాణ రాష్ట్ర పటం, ఇంగ్లీష్ పదాలు, తెలుగు పదాలు అచ్చులు, హల్లులు, గుణింత పదాలు, సరళ పదాలు, రైలు బోగీలో ఎ నుంచి బి వరకు ఆంగ్ల అక్షరమాల, ఏకవచన- బహువచనాలు, ఒత్తులు, తెలుగు గుణింతాలు, ఇలా మారుమూల తండాలోని పాఠశాలకు వెళ్ళే అధికారులకు సైతం ఆనందాన్ని కలిగిస్తుంది. గతంలో ఈ పాఠశాలకు సరైన వసతులు లేకపోవడంతో ఇక్కడకు వచ్చిన ఉపాధ్యాయుడు శివశంకర్ విద్యార్థులకు అవగాహన కోసం గోడలపై ఈ చిత్రలేఖనాన్ని వేయించారు. కానీ ఇంత మంచి పాఠశాల ఆవరణలో పాఠశాల చుట్టూ పశువుల పేడతో కూడిన చెత్తకుప్పలు ఉండడంతో పిల్లలకు దుర్వాసన రావడం వల్ల వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని ఇక్కడ ఉన్న గిరిజనులు చెప్పడం జరిగింది. ఇలా పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పిల్లలకు పాఠశాలపట్ల, అభ్యసనం పట్ల అభిరుచి, ఆసక్తిని పెంపొందించేలా చేస్తూ మా తాండా పాఠశాల ఆదర్శంగా నిలవడం మాకు ఆనందంగా ఉందని తాండావాసులు తెలిపారు.

## హోలీ వేడుకల్లో అపస్మృతి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దిళ్ళ




**పెద్దపల్లి, మార్చి 19 (అక్షర వెలుగు):** మంథని మున్సిపల్ పరిధిలోని ఈరోజు మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటకు చెందిన ఎరవెన సిద్దు అలియాస్ ముఖేష్ నిన్న జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొని బొక్కల వాగులో స్నానానికి వెళ్లి మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి వర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడు. చెక్ డ్యామ్ పేరుతో బొక్కల వాగు లో పెద్ద పెద్ద గుంతలు తీసి ఇతర వాణిజ్య అవసరాలకు మట్టని తరలిస్తున్నారు అనేక సందర్భాలలో బొక్కల వాగు ప్రమాదకరంగా తీసే గుంతల గురించి ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోకపోవడం కనీసం ప్రమాద హెచ్చరికలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం బోయిన్ పేట గొల్లగూడెం కు సంబంధించిన బర్లు గొర్లు ఆ గుంతలో పడి ప్రమాదానికి గురవుతున్నాయి అని మంథని మున్సిపల్ కమిషనర్ ఆర్డిఒ ఇరిగేషన్ ఈఈ కి ఫిర్యాదు చేసినా కూడా ఇంతవరకు చర్యలు చేపట్టలేదు చెక్ డ్యాం నిర్మాణం కోసం తీసుకోవలసిన సాంకేతికమైన పనులు జరుగుతున్నాయా లేదా సాంకేతికంగా ఎంత లోతు తీయాలి ఎంత లోతు తీస్తున్నారు చెక్ డ్యామ్ కు 7 కోట్ల అంచనా నుండి 12 కోట్ల అంచనా వరకు పెంచారు వీటన్నిటి పై విచారణ జరిపించాలి. సంఘటనపై వెంటనే విచారణ జరిపించాలి బాధ్యులైన ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ మంత్రి వర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు



నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే సీతక్క

**ములుగు, మార్చి 19 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని డి.ఎల్.ఆర్.గార్డెన్స్ యందు ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి గారి ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు ఎన్ రోలర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించగా అట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి మరియు ములుగు శాసనసభ్యురాలు దనసరి సీతక్క గారు విచ్చేసి బూతు నందు 500 కు పైగా మరియు 60 శాతానికి కంటే పైగా సభ్యత్వ నమోదు చేసిన ఎన్ రోలర్లను ఘనంగా సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా సీతక్క గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మారు మూల ప్రాంతం అందులో అడవి ప్రాంతం అయినను కూడా ములుగు నియోజకవర్గంలో 54,000 కు పైగా డిజిటల్ సభ్యత్వ నమోదులు పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ముఖ్యముగా ఎన్ రోలర్లకు తల వంచి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు మన ప్రాంత ఇలవేల్పు ఆత్మగౌరవ ప్రతీక పోరాటానికి నాంది పలికిన సమ్మక్క- సారలమ్మ వనదేవతలను ఖించపరిచేలా మాట్లాడిన చిన జీయర్ స్వామి గారు యావత్తు తెలంగాణ ప్రజానీకానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని సభాముఖంగా తీర్మానం చేస్తున్నాం అని అన్నారు అలాగే కుల మత వైషమ్యాలు రెచ్చగొడుతూ దేవుడి విషయం దగ్గరి నుండి తినే తిండి వరకు ఆంక్షలు విధిస్తూ మన దేశ రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు అలాగే రాష్ట్రంలో రాచరిక పాలన నడుస్తుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోబూచులాటలో ముఖ్యంగా రైతులు చాలా నష్టపోయారని ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేసింది అని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని చెప్తున్న బీజేపీ తెరాస నాయకులకు డిజిటల్ సభ్యత్వ నమోదు ద్వారా 40 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి కాంగ్రెస్ ఇంకా బ్రతికే ఉందని రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే సంకేతాలు అధికార పార్టీలకు చేతల ద్వారా సమాధానం ఇచ్చామని అన్నారు ఎక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తదో అనే భయంతో బీహార్ నుండి రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ గారిని పిలిపించుకుని ప్రజలపై వరాల జల్లులు కురిపిస్తూ మళ్ళీ అధికారంలోకి రావాలని సీఎం కేసీఆర్ గారు ఆరటపడుతున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా మారి కష్టపడాల్సిన అవసరం ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిందని ముఖ్యముగా సోనియమ్మ తల్లి చేసిన మహాత్మ జాతీయ గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా కరోన కాలంలో పేదలకు అన్నం పెట్టిందని ఉపాధి హామీ చట్టం ద్వారానే గ్రామాల్లో వైకుంఠ దామం సీసీ రోడ్లు రైతు భవనాలు నిర్మితమయ్యాయని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఫీనిక్స్ పాక్షిలాంటిదని పడినట్లే అనిపిస్తుంది కానీ పడిపోదు అలాగే కాంగ్రెస్ పార్టీ రాబోవు రోజుల్లో అధికారంలోకి వస్తుందని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వం ద్వారా యువకులు చాలా మంది వెలుగులోకి వచ్చారని వారు అందరూ అక్కడే ఆగిపోకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఆరోగ్య శ్రీ 104,108 ఎమర్జెన్సీ సేవలు ఇందిరమ్మ ఇల్లు ఇందిరా జల ప్రభ ఫీజ్- రీయింబర్సుమెంట్ సాగునీటి ప్రాజెక్టులు రైతు రుణమాఫీ పంట రుణాలు సబ్సిడీ రుణాలు ఎస్.సి.ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిధులు మోడల్ స్కూళ్లు సబ్సిడీ రుణాలు ఇలా ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రతి గడపకు తెలియజేస్తూ ఓటు బ్యాంకును నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని ప్రతి కార్యకర్తను కోరారు పేదలకు లబ్ది చేకూరేది కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే అని అన్నారు కాంగ్రెస్ పార్టీ పేదల నేస్తం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్ యూ.ఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూర్ వెంకట్ టీపీసీసీ స్పోక్స్ పర్సన్ కూచన రవళి రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ మల్లాది రాంరెడ్డి ఆక రాధాకృష్ణ టీపీసీసీ కార్యదర్శి చల్లా నారాయణ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ మత్స్య కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ మహిళ అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి ఇరసవడ్ల వెంకన్న జడ్పీటీసీలు కరంచంద్ గాంధీ పులుసం పుష్పలత-శ్రీనివాస్ళ ఈసం రమ-సురేష్ ఎంపీపీలు విజయ-రూప్ సింగ్ సువర్ణపాక సరోజన జనగం సమ్మక్క మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా చెన్నోజు సూర్యనారాయణ వజ్జ సారయ్య జాడి వెంకటేశ్వర్లు జాలపు అనంతరెడ్డి చిటమట రఘు మైల జయరాం రెడ్డి ఎండీ ఆప్సర్ పాషా వర్కింగ్ ప్రెసిడెంట్లు రసపుత్ సీతారాంనాయక్ బండి శ్రీనివాస్ సుంకరబోయిన మొగిలి సహకార సంఘం అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి పులి సంపత్ పన్నాల ఎల్లారెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు వివిధ మండలాల అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ రోలర్లు సీనియర్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు ఎన్ రోలర్లు మరియు సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## నారాయణ కుటుంబానికి చేయుతనందించిన టీఆర్ఎస్ నాయకులు



**మందమర్రి, మార్చి 19 (అక్షర వెలుగు):** మందమర్రి పట్టణంలోని 3వ జోన్ లో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి, తీవ్ర ఇబ్బందులో ఉన్న వీణవంక నారాయణ కుటుంబానికి మందమర్రి పట్టణ టీఆర్ఎస్ నాయకులు చేయుతనందించారు. దాతల సహకారంతో సేకరించిన 26,500రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం నారాయణ దంపతులకు అందజేసి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జె రవీందర్, నాయకులు మేడిపల్లి మల్లేష్, బట్టు రాజ్ కుమార్, బోరిగం వెంకటేశ్వర్లు, బండారి సూరిబాబు, మద్ది శంకర్, మహిళ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు... సక్సెస్

### 'దళిత బందు'తో ఆర్థికంగా ఎదుగుతున్న దళిత కుటుంబాలు

- దళిత బందుతో ...మారుతున్న దళితుల తలరాతలు
- నిన్న కూలీలు... నేడు వాహనాలకు యజమానులు
- మూడు విడతలలో 563 మంది లబ్ధిదారులకు 275 యూనిట్ల పంపిణీ







**కరీంనగర్, హుజూరాబాద్ మార్చి 19 (అక్షర వెలుగు):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టు దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుంది .నిన్నటి వరకు కూలీలు, డ్రైవర్లుగా పనిచేసిన వారు నేడు వాహనాలకు యజమానులు గా మారారు. దళిత బంధు పథకంతో దళిత కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు దళిత బంధు పథకాన్ని గత ఏడాది ఆగస్టు 16న హుజురాబాద్ నియోజకవర్గం శాలపల్లి- ఇందిరానగర్ లో ప్రారంభించారు. సమాజంలో అణగారిన వర్గాలైన దళితులను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకొచ్చి వారు తలెత్తుకొని ఆత్మగౌరవంతో బతికేలా చేయడమే దళిత బంధు పథకం ముఖ్య ఉద్దేశమని కెసిఆర్ ఆనాడు ప్రకటించారు. ముఖ్యమంత్రి ఆశించినట్లుగానే దళితుల జీవితాల్లో దళిత బంధు పథకం వెలుగులు నింపుతుంది. వారు ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుంది. దళిత బంధు పథకం దళితులకు టర్నింగ్ పాయింట్ గా మారింది. దళిత బంధు పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున నగదు మంజూరు చేసింది. రూ. 10 లక్షల నగదు మంజూరు తో దళిత కుటుంబాలు తమకు ఆసక్తి ఉన్న స్వయం ఉపాధి పథకాలను ఎంపిక చేసుకొని నేడు దర్జాగా జీవనం సాగిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇంతవరకు అర్హులైన 17, 556 దళిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసి వారికి పాసు బుక్కులు అందజేశారు. ఇందులో 1500 పైగా కుటుంబాలు డైయిరి యూనిట్లను ఎంపిక చేసుకున్నారు. కాగా వారికి ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇప్పించి యూనిట్లను గ్రౌండింగ్ చేశారు. డైయిరి షెడ్ల నిర్మాణం కోసం రూ. 1.50 లక్షలు ముందుగానే అధికారులు అందజేశారు. అలాగే 6,800 మంది కి పైగా ట్రాన్స్ పోర్ట్ వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో అర్హులైన వారికి అధికారులు లైసెన్సులు ఇప్పించి యూనిట్లను గ్రౌండింగ్ చేస్తున్నారు. దళిత కుటుంబాలు 3 గురు లేదా 4 గురు అంతకన్నా ఎక్కువ మంది బృందాలుగా ఏర్పడి వాహనాలు అందుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 21న, ఫిబ్రవరి 19న, మార్చి నెల 8వ తేదీన మూడు విడతలుగా సుమారు రూ. 56 కోట్లతో అధికారులు దళిత బంధు లబ్ధిదారులకు వాహనాల యూనిట్లను గ్రౌండింగ్ చేశారు. బృందాలుగా ఏర్పడిన లబ్ధిదారులు సుమారు 563 మందికి 275 యూనిట్ల వాహనాలను అధికారులు గ్రౌండింగ్ చేశారు. అందులో 133 హార్వెస్టర్లు, 19 జేసిబిలు, 22 డిసిఎం వ్యాన్ లు, 10 ప్యాడి ట్రాన్స్ ప్లాంటర్లు, 4 టిప్పర్ లారీ లు, 3 మినీ బస్సులు, 2 టాటా హిటాచి ఎక్సకావేటర్లు, 1 మహీంద్రా స్కార్పియో, 79 గూడ్స్ వాహనాలు, 1 వరినాటు యంత్రం, 1 ట్రాక్టర్ వాహనాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో మూడు విడతలుగా నిర్వహించిన కార్యక్రమాలలో లబ్ధిదారులకు వాహనాలను పంపిణీ చేశారు. ముగ్గురం కలిసి వరి నాటు యంత్రం తీసుకున్నాము. వీణవంక మండలం మామిడాల పల్లె కు చెందిన గుండేటి కాంతా, గుండేటి మౌనిక, దరిపల్లి నమోద ముగ్గురు ఒక బృందంగా ఏర్పడి వరి నాటు వేసే యంత్రా లు రెండింటిని తీసుకున్నారు. గతంలో తాము కూలిపని చేసేవారమని గుండేటి మౌనిక భర్త సుధాకర్ తెలిపాడు. ఇప్పుడు తీసుకున్న వారి నాటు యంత్రం తో ఒక ఎకరం లో వరి నాటు వేస్తే గంటకు రూ. 3500 వస్తాయని అన్నాడు. ఇతర జిల్లాలలో డిమాండ్ మేరకు ఎక్కడ పని ఉంటే అక్కడ వరి నాటు యంత్రాలను నడిపించి మంచి ఆదాయం పొందుతామని సుధాకర్ తెలిపాడు. మేం ముగ్గురం జే.సి.బి. యజమానులం- మరుకుడు సారమ్మ, మధుకర్, రాజు వెంకట్రావుపల్లి, హుజురాబాద్ మండలం మేము హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన వారం. మాకు గ్రామంలో రెండు ఎకరాలతో పాటు ఇతరుల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాం. మా పెద్ద కొడుకు గత 4-5 సంవత్సరాలుగా జే.సి.బి. కిరాయికి తీసుకొని నడుపుతున్నాడు. జే.సి.బి కిరాయి పోగా మాకు ఏమి మిగిలేది కాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు ఎంతో పెద్ద మనసుతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపుటకు దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద మా ఇంటికి 10 లక్షలు ఇవ్వడంతో మేము ముగ్గురం కలిసి 30 లక్షలతో జే.సి.బి. తీసుకున్నాం. దళిత బంధు పథకం ద్వారా మేము జే.సి.బి.కి యజమానులం అయ్యాము. జే.సి.బి.తో చుట్టుపక్కల గ్రామాల్లో పనులు చేస్తూ ఎవరిపైనా ఆధారపడకుండా జె సి బి నడిపించుకుంటు మంచి ఆదాయం పొందుతాము. ఇద్దరం కలిసి డి.సి.ఎం.వ్యాన్ తీసుకున్నాం. సుకసాని సమ్మయ్య, అరుణ్ కిరణ్, రెడ్డి పల్లి గ్రామం, వీణవంక మండలం గత 20 సంవత్సరాలుగా డ్రైవర్లుగా పనిచేస్తున్నాం. మా ఊరికి సమీపంలో జమ్మికుంట మార్కెట్ ఉంది. రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలకు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు డి.సి.ఎం. వాహనంపై సరుకులు రవాణా చేస్తుండేవారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం మా పాలిట వరమైంది. నేను మా బావమరిది కలిసి రెండు యూనిట్లను కలిపి 20 లక్షలతో డి.సి.ఎం.వ్యాన్ ను ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చింది. గతంలో మేము ప్రైవేట్ డ్రైవర్లుగా పనిచేసిన వారం. ఇప్పుడు డి.సి.ఎం. వ్యాన్ ఓనర్లుగా మారడం మాకు చాలా ఆనందంగా ఉన్నది. నాకు డ్రైవింగ్ అనుభవంతో పాటు వ్యాపారం తెలుసు. కనుక ఏ రందీ లేకుండా మా భార్యాబిడ్డలను సాదుకుంటాము. మా బతుకులు మార్చిన ముఖ్యమంత్రి కే.సి.ఆర్. సార్ కు జీవిత కాలం రుణ పడి ఉంటాం.

అక్షర వెలుగు
తెలుగు దిన పత్రిక

# మంత్రి కేటీఆర్‌కు కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు వినతి




**కరీంనగర్ కొత్తపల్లి, మార్చి 19( అక్షర వెలుగు):** కరీంనగర్ ప్రధాన కూరగాయల మార్కెట్ స్థలం బివక్ఫ్‌బోర్డుకు సంబంధించినదని, దీనిపై మున్సిపల్ కార్పొరేషన్ హైకోర్టులో వేసిన కేసును 'ఉపసంహరించుకోవాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ శాఖ కోరింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ సూచన మేరకు గురువారం కరీంనగర్ లో పర్యటించిన రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె తారక రామారావుకు కరీంనగర్ లో ముస్లీం కమ్యూనిటి ఎదురుకుంటున్న వివిధ సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కరం కోరుతూ వినతి ప్రతం సమర్పించామని ఆ పార్టీ కరీంనగర్ నగర ధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. శనివారం కరీంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన కెటిఆర్‌కు సమర్పించిన వినతి పత్రంలోని అంశాలను వివరించారు. కరీంనగర్ మున్సిపాల్ కార్పోరేషన్ పరిధిలోని ఎంఐఎం కార్పోరేటర్లుకు! డివిజన్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.2 కోట్లు కేటాయించాలని కోరారు. కరీంనగర్ లోని ఐటి టవర్లో జనాభా ప్రతిపాధికన అర్హత ఉన్న ముస్లీం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వీధి వ్యాపారులకు, పండ్ల వ్యాపారులకు, చిన్న వ్యాపారులకు సిరిసిల్లలో ఏర్పాటు చేసినట్లుగా కరీంనగర్ లో కూడ, ఏర్పాటు చేయాలని, ముస్లీం కమ్యూనిటి కోసం మూడు సంవత్సరాల క్రితం ఫంక్షన్ హాల్ మంజూరు చేసినప్పటికి వాటి పనులు. పూర్తి కాలేదని, వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరామన్నారు. మదీనా కాంప్లెక్, అజుమన్ ఇస్లామ్ కాంపైక్సు సంబంధించి బ్యాంక్లో ఉన్న రూ. 60 క్షలు రాష్ట్రం ఏర్పాడిన తరువాత తెలంగాణ వక్స్ బోర్డు వాటిని కరీంనగర్ ముస్లింల అభివృద్ధికి, కాంప్లెక్స్ అభివృద్ధికి కేటాయించకుండా తన, ఖాతాలో జమ చేసుకోవడం అన్యాయమని వెంటనే వాటిని తిరిగి అప్పగించి కరీంనగర్ ముస్తీంకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు, వినియోగించాలని కోరా రు. జనాభా ప్రతిపాదికన పేద ముస్లీం కుటుంబాలకు డబుల్ బెడ్ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, కరీంనగర్ 'చింతకుంటలో ముస్లీంల ఈద్గా నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం 8 ఎకరాల 20 గుంటల స్థలం కేటాయించిన ప్పటికి అ స్థలం వివాదంలో ఉందని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా కెసిఆర్ ఈద్గా కోసం 10 ఎకరాలు ఇస్తామన్న హామీ మేరకు స్థలం కేటాయిం చాలని కోరారు. పాత ఈద్గా ను పరిరక్షించాలి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఉన్న పాత ఈద్గా ను పరిరక్షిస్తు రాష్ట్ర బి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ ఇచ్చిన ప్లాన్, ప్రకారం ఈద్గా ను సర్మిల్‌గా చేసి అభివృద్ధి చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాల్లో ముస్లిం యువతకు ప్రాధాన్యత ఇస్తూ, 'కరీంనగర్లోని హుస్సేనీపురా, కాశ్మీర్గడ్డలో ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని, ముస్లింల ఆఖరీ సఫర్ కోసం సిద్దిపేటలో మంత్రి హరిష్ రావు 4 వాహనాలను సమకుర్చిన విధంగా కరీంనగర్ లో ప్రభుత్వ పరంగా సమకు ర్చాలని ఎంఐఎం నేతలు మంత్రి కేటీఆర్‌ను కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మైనార్టీ రెసిడెన్సియల్ విద్యా సంస్థల్లో 75శాతం ఉద్యోగాలు ముస్తీంలకే కేటాయించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆర్టీసీలో, సైన్ బోర్డులపైన ఉర్దు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కరీంనగర్ లో ఎంఐఎం పార్టీ కార్యాలయం కోసం 2 ఎకరాల స్థలం కేటాయించాలని ఆ వినతి ప్రతంలో కోరినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ. ఎంఐఎం ర్ట కరీంనగర్ శాఖ ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్మత్ అలీ, సంయుక్త కార్యదర్శులు సయ్యద్ మొయిజోద్దీన్ ఖాద్రీ, సయ్యద్ ఖమొద్దీన్, మహ్మోద్, కోశాధికారి సయ్యద్ ఇబ్రహీం, కార్పోరేటర్లు మహ్మద్ అఖీల్ ఫిరోజ్, మహ్మద్ శర్ఫోద్దీన్, అతీఫ్ ఆతీనా, మొఖద్దర్ హుస్సేన్ అలీబాబ, అజర్ 'డఖీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 19( అక్షర వెలుగు):** ఉదయం, సాయంత్రపు వేళల్లో వాతావరణం చల్లగా ఉన్నపుడు మాత్రమే ఇండ్ల నుండి బయటికి రావాలని చెప్పారు. ఏదేని అస్వస్థతకు గురైన తక్షణమే ప్రాథమిక వైద్య సేవలు తీసుకోవాలని చెప్పారు. ఉపాధి కార్మికులు పని చేయు ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం, నీడ ఉండేలా చూడాలని చెప్పారు. ఎండలు నుండి రక్షణకు తరచుగా నీరు త్రాగుతుండాలని, తలను తప్పనిసరిగా గుడ్డతో కప్పుకోవాలని సూచించారు. రక్షణ చర్యలు పాటించడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా నివారించడంలో సహాయపడుతుందని చెప్పారు. పంచాయతీ నిధుల నుండి అన్ని గ్రామాలలో అన్ని ముఖ్యమైన ప్రదేశాలలో నీటి సౌకర్యాలు కల్పనకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అధిక సూర్యరశ్మిని నివారించడానికి మధ్యాహ్న సమయాల్లో ప్రజలు బయటకు రాకూడదని తెలియజేయడానికి అవగాహన కొరకు గ్రామాలలో టామ్-టామ్ చేయించాలని చెప్పారు. మొక్కల సంరక్షణ కూడా చాలా ముఖ్యమని, అన్ని అవెన్యూ, నర్సరీలు మరియు బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలకు నీరు అందేలా చూడాలని చెప్పారు. ఏదైనా నిర్లక్ష్యం వల్ల ప్రాణనష్టం జరిగితే నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని నర్సరీలలో సరైన మొక్కలు పెరుగుదల బావుండాలని, ఖాళీ బ్యాగులు ఉంటే అది సిబ్బంది అలసత్వానికి సంకేతమని అలాంటి నిర్లక్ష్యాన్ని సహించమని చెప్పారు. రామ నవమి వేడుకల దృష్ట్యా మొక్క సంరక్షణను కొనసాగించాలని చెప్పారు. మొక్కల పొదన చాలా ముక్యమని ఏపుగా పెరిగేందుకు మొక్క సైడ్స్ కత్తిరింపు, రోడ్డు పక్కన పొదలను తొలగించడం, కలుపు తీయడం, ట్రీ గార్డుల సరైన నిర్వహణ తప్పనిసరిగా చేపట్టాలని చెప్పారు. ప్రయాణీకులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని చెప్పారు. మొక్కలు సంరక్షణకు నియమించిన వాచర్లు తప్పనిసరిగా హాజరు కావాలని మరియు ప్రతిరోజూ రిజిష్టర్లను నిర్వహించాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను క్రమం తప్పకుండా పరిశుభ్రం చేయాలన్నారు. పారిశుధ్య కార్యక్రామాలను క్లీనింగ్ షెడ్యూల్‌ను ట్రాక్ చేయడానికి ప్రతి పాఠశాల, ప్రాథమిక కేంద్రం, సబ్ సెంటర్లు మొదలైన వాటిలో రిజిస్టర్లు నిర్వహించాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగించాలని చెప్పారు. ఈ అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అధికారులు సంసిద్ధంగా ఉండాలని చెప్పారు.

# కెనరా విద్య జ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి

### జి పూర్ణచందర్రావు కెనరా బ్యాంక్ మేనేజర్



**ములుగు, మార్చి 19( అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో గల కస్తూర్బా స్కూల్ లో కెనరా విద్య జ్యోతి పథకాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ పసర -నాగారం బ్రాంచ్ మేనేజర్ జి పూర్ణచంద్రరావు అన్నారు శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో కెనరా విద్యాజ్యోతి పథకంలో ఎంపికైన విద్యార్థులకు స్కాలర్ షిప్ అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో బ్యాంక్ మేనేజర్ జి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విద్యార్థినులు ఆర్థికపరంగా విద్యార్జనలో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి ( సి ఎస్ ఆర్ యాక్టివిటీ) పథకం కింద ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు దీనిలో భాగంగా ఈ సంవత్సరం పాఠశాలలోని 5 నుండి 7 తరగతులకు అద్భుతంగా రాణించిన ముగ్గురు బాలికలకు రెండు వేల ఐదు వందలు చొప్పున 8 నుండి 10 తరగతులలో అద్భుత ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు కస్తూరిబా పాఠశాల కు చెందిన స్వాతి రశ్మిత సాయి ప్రియ పల్లవి మౌనిక వాసవి లకు ఈ ప్రోత్సాహక అందించినట్లు ఆయన పేర్కొన్నారు విద్యార్థులు ఇష్టంతో పోటీపడి చక్కగా చదివి ఉత్తమ ర్యాంకులు సాధించిన వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా నగదు ప్రోత్సాహకాలను స్పందించి మరింత ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల కరస్పాండెంట్ వెంకటలక్ష్మి బ్యాంకు అధికారి జై వెంకట్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# దళిత మహిళా సంఘాలకు స్త్రీనిధి లోన్లు

### కంగ్టి ఐకేపీ ఆఫీస్‌లో ఏపీఎం ధనరాజ్ గిరి, స్త్రీనిధి మేనేజర్ గోపాల కృష్ణ



**కంగ్టి, మార్చి 19 ( అక్షర వెలుగు):** కంగ్టి మండలం లోని బోర్గి గ్రామనికి కొత్తగా స్త్రీనిధి లోని మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మన మండలనికి స్త్రీనిధి లోన్‌లు రావడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. స్త్రీనిధి మేనేజర్ మాట్లాడుతూ కంగ్టి మండలంలో లోన్‌లు మంజూరు కొన్ని గ్రామాలకు రావడం సంతోసంగా ఉన్నదని అన్నారు. సీసీ కల్లప్ప బోర్గి గ్రామనికి స్త్రీనిధి లోన్ 4,00,000 లక్షల లోన్లు శనివారం మంజూరు అవ్వడం జరిగినది అని అన్నారు. శనివారం దళిత మహిళా సంఘాలకు ఒకొక్క సంఘానికి 50,000రూ. ఆ సంఘములో ఇద్దరికి ఆపైన అనగా ఒకొక్కరికి 25000 రూపాయలు మంజూరు కావడం జరిగినది అని, బోర్గిలొ బాలాజీ సంఘం, గౌతమ్‌బుద్ధ సంఘం, అంబేద్కర్ సంఘం, కాల్వేరి సంఘగాలకు లోన్లు 2,00,000 రూపాయలు రావడం జరిగిందని, మిగిలిన లోన్‌లు మరికొన్ని సంఘాలకు మంగళవారం ఇస్తామని చెప్పారు.

# స్వయం కృషితో మహిళలు ముందడుగు వేయాలి

### హీర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియుద్దీన్ పిలుపు

### 20 మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేత




**కరీంనగర్ కొత్తపల్లి, మార్చి 19( అక్షర వెలుగు):** నేటి సమాజంలో మహిళలు స్వయం కృషితో హలాల్ ఉపాధి పొంది ముందడుగు వేసి ఆదర్శ వంతమైన సమాజం నిర్మాణానికి బాటలు వేయాలని హీర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియుద్దీన్ పిలుపునిచ్చారు. నగరానికి చెందిన ఉన్నత స్థాయి స్వచ్ఛంద సేవా సంస్థ హీర ఫౌండేషన్ కరీంనగర్ మరోసారి ఉదారతను చాటుకుంది. 3నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు సంస్థ ద్వారా నగరానికి చెందిన 20 మంది నిరుపేద మహిళల స్థితి గతులు, వివరాలు సేకరించి వారికి శనివారం షేఖాన్ నగర్ రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ లో ఒక్కొక్కరికి రూ. 7వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్ అందజేశారు. ఈసందర్భంగా హీర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియుద్దీన్ మాట్లాడుతూ గతంలో చాలా మంది మహిళలు పేదరికం లో మగ్గి..బ్రతుకు జీవనం వెళ్లదీయడం కోసం బీడీలు చుట్టేవారని, దీంతో అట్టి మహిళలు తీవ్ర అనారోగ్యం పాలు అయ్యేవారన్నారు. కుట్టు మిషన్ పనితో నీడ పట్టుకు ఉండి జీవనోపాధి ని గడించవచ్చని, ఈ పనితో ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా..బట్టలకు మార్కెట్లో ఎప్పటికీ డిమాండ్ ఉంటూనే ఉందని, తద్వారా స్వయం కృషితో ఉపాధి పొందవచ్చని, వారి కాళ్లపై నిలబడి మంచి జీవితం గడిపేయొచ్చనే సంకల్పంతో శిక్షణ తీసుకున్న 20 మంది నిరుపేద మహిళలను ఎంపిక చేసి ఈ మిషన్లు అందజేశామన్నారు. మానవులు కష్టం చేసి బ్రతికే స్థాయిలో ఉన్నప్పుడు ఎవరి ముందు చేయి చాచి అడుక్కునే దుస్థితికి రావొద్దని..హలాల్ సొమ్మును మాత్రమే కష్టపడి సంపాదించాలని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సెలవిచ్చారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో హీర ఫౌండేషన్ అధ్యక్షుడు షేఖ్ అబూ బకర్ ఖాలీద్, ఖాజీ నిసారూల్ హఖ్, మౌలాన కాజీమ్ అల్ హసని, హాఫిజ్ అబ్దుల్ రజాఖ్ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ గారు మా గోడు పట్టించుకోరా...! జర్ర సూసిపొండ్రి మా సమస్యలు....!!

### మిషన్ భగీరథ నీళ్లు మాకు అందడం లేదు



**టేక్మాల్, మార్చి 19 (అక్షర వెలుగు):** అందోల్ నియోజకవర్గ మండలం కాదులూరు గ్రామంలోని వివిధ వార్డులో మురికి కాలువలు వీది దీపాలు అద్వానంగా ఉన్నాయని పలుమార్లు గ్రామ సర్పంచ్ యాదయ్య, గ్రామ సెక్రటరీ కీర్తి రెడ్డికి సమస్యలు వినవించుకున్నా సమస్యలు పరిష్కరించలేదని, కుమ్మరివాడ సమస్యలను కనీసం కన్నెత్తి చూడటం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు న్యాయం చెయ్యక పోయిన పర్వలేదు కాని అన్యాయం మాత్రం చయ్యవద్దని వాపోతున్నారు. కాదులూరు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదు మా సమస్యలు ఎవ్వరికి తెలుపుకోవాలి అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుమ్మరివాడ మహిళలు కుమ్మరి బూదేమ్మ దండు తుల్జమ్మ చాకలి అనిత తదితరులు సమస్యలు తీర్చని గ్రామ సర్పంచ్ పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పరిగిలో మందుబాబుల వీరంగం కుర్చీ కోసం బీర్ సీసాలతో,కర్రలతో దాడి

**పరిగి, మార్చి 19 (అక్షర వెలుగు):** పరిగి లో మందుబాబులు వీరంగం సృష్టించారు. వైన్‌షాపు పర్మిట్ రూమ్‌లో హంగామా సృష్టించారు. కుర్చీ కోసం ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణ కాస్తా చినికి చినికి గాలివానగా మారింది.తలలు పగలగొట్టుకునే వరకు వెళ్లింది. పరిగిలోని బహార్ పేట్ చౌరస్తాలో ఉన్న వీరభద్ర వైన్ షాప్ పర్మిట్ రూంలో శుక్రవారం సాయంత్రం మద్యం సేవించడానికి వచ్చిన యువకులు ఓ కుర్చీ కోసం ఒకరితో ఒకరు గొడవకు దిగారు. బీరు సీసాలతో, కర్రలతో దాడి చేసుకున్నారు. పర్మిట్ రూం నుంచి బయటకు వచ్చి వైన్స్ ముందు రోడ్డుపై వీరంగం సృష్టించారు. ఈ ఘటనలో ఇరువర్గాలకు గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు స్థానికంగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గొడవ తర్వాత ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు.మద్యం మత్తు దిగాక చేసిన తప్పు తెలుసుకుని కాంప్రమైజ్ అయ్యారు. కానీ ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో చేసేదేమిలేక పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే పర్మిట్ రూమ్‌ల్లో సిట్టింగ్ నడుస్తుండటం విమర్శలకు దారితీసింది.

# మల్లు స్వరాజ్యం మృతి తీవ్ర బాధాకరం

### సిపిఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మొహమ్మద్



**పరిగి, మార్చి 19 (అక్షర వెలుగు):** తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం సేవలు మరువలేనివని సీపీఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మొహమ్మద్ అన్నారు. హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మల్లు స్వరాజ్యం మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆమె మృతిపై సీపీఐ కార్యదర్శి పీర్ మొహమ్మద్ గారు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటం, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# శ్రీరామనవమి ఏర్పాటుల్లో రాజీ వద్దు, భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అనుదీప్




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 19 (అక్షర వెలుగు):** కలెక్టరేట్ సమావేశపు హాలులో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 25వ తేదీన నిర్వహించిన సమన్వయ సమావేశంలో అధికారులకు చేపట్టాల్సిన విధులపై దిశానిర్దేశం చేశామని అట్టి పనులను పర్యవేక్షణ చేస్తూ ముందస్తు పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. స్వామి వారి కళ్యాణ వేడుకలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు తగు సమాచాకరం అందించు విధంగా కొత్తగూడెం బస్టాండ్, రైల్వేస్టేషన్, కిన్నెరసాని, భద్రాచలం పట్టణంలోని కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్డీను ఆదేశించారు. సమాచారం తెలియచేయడం చాలా ముఖ్యమని చెప్పారు. తప్పిపోయిన చిన్నారులు సమాచారం కొరకు ప్రత్యేకంగా కంట్రోల్ నెంబరు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ప్రతి సెక్టారుకు రెవిన్యూ, పోలీస్, దేవాలయ సిబ్బందిని పర్యవేక్షణకు నియమించనున్నట్లు చెప్పారు. స్వామి వారి వేడుకలు భక్తులు వీక్షించేందుకు సెక్టారులో ఎల్ఈడి టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడింగ్ ఏర్పాటుతోపాటు గజ ఈతగాళ్లను, పడవలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కరకట్టపై నిరంతర పోలీసు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు పట్టణాన్ని 15 జోన్లుగా విభజించామని, ప్రతి జోన్కు ఒక యంపిఓను పర్యవేక్షణ అధికారులుగా నియమించినట్లు చెప్పారు. వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికపుడు పరిశుభ్రం చేయు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరా చేపట్టాలని చెప్పారు. ఎండ బారిన పడకుండా మజ్జిగ పంపిణీ చేయు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. రహదారులు పరిశుభ్రతకు స్వీపింగ్ యంత్రాలను వినియోగించాలని చెప్పారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో విద్యుద్దీకరణతో పాటు ఎల్ది లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. వాహనాల పార్కింగ్ స్థలం భక్తులు గుర్తించే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లుకు అదనంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అంబులెన్సులు, ఆసుపత్రిలో అత్యవసర చికిత్స బెడ్లు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. ఎండతీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కరోనా వ్యాక్సినేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కరకట్టపై రైలింగ్ మరమ్మత్తులు పూర్తి చేయడంతో పాటు బొమ్మలకు రంగులు వేయాలని చెప్పారు. హటళ్లు యజమానులు ఆహార పదార్థాలు నాణ్యత పాటించు విధంగా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. 9,10,11 తేదీల్లో మద్యం విక్రయాలను నిలిపి వేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా ఏర్పాట్లు చేయాలని, రెండు ఫీడర్లను సిద్ధం చేయడంతో పాటు జనరేటర్ను అందుబాటులో ఉంచాలని చెప్పారు. అగ్నిమాపక వాహనాలతో పాటు ప్రతి సెక్టారులో అగ్నిమాపక నియంత్రికలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్లను సిద్ధం చేయాలని ర.భ. అధికారులకు సూచించారు. పర్ణశాలలో అత్యవసర చికిత్సా కేంద్రాలు, గజ ఈతగాళ్లు, పడవులు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అప్పగించిన పనులు ముందస్తుగా పూర్తి చేయడం వల్ల సమస్యలు రాకుండా కార్యక్రమం సజావుగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రోహిత్ రాజ్, దేవస్థానం ఈఓ శివాజి, డిఆర్డీఓ అశోక్ చక్రవర్తి, డిపిఓ రమాకాంత్, వైద్యాధికారి డాక్టర్ దయానందస్వామి, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఆర్డీఓ స్వర్ణ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాపోల్ గ్రామాన్ని సందర్శించిన మిషన్ భగీరథ డిఈ సుబ్రహ్మణ్యం

### అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగవర్ధన్



**పరిగి, మార్చి 19 (అక్షర వెలుగు):** రాపోల్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని ఇప్పటికీ గ్రామంలో లో నల్ల కనెక్షన్ ఇవ్వలేని ఇండ్లు చాలా ఉన్నాయని ఇప్పుడు వేసవికాలం కాబట్టి రోజురోజుకు నీటి కొరత తీవ్రంగా పెరుగుతుంది కాబట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం చాలా ఉందని గతంలో కాంట్రాక్ట్ దృష్టికి ఎవరికి చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని యువజన కాంగ్రెస్ పరిగి మండల అధ్యక్షుడు నాగవర్ధన్ డిఈ సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకెళ్లడంతో, వార్తాపత్రికల్లో రావడంతో డిఈ స్పందించి శనివారం రాపోలు గ్రామాన్ని సందర్శించి ఇప్పటివరకూ పూర్తిగా నల్లా కనెక్షన్ ఇవ్వని ఇళ్ళ సంఖ్య ఏక్కడ ఏక్కడ సమస్యలు ఉన్నాయో గ్రామం లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి గ్రామానికి రప్పించారు సోమవారం రోజున పనులు ప్రారంభించి పూర్తిగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పర్యటించనున్న సిపిఎం బృందం



**మందమర్రి, మార్చి 19( అక్షర వెలుగు):** మందమర్రి మండల పరిధిలోని మందమర్రి పట్టణంలోని పాలచెట్టు, రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలో సిపిఎం పార్టీ బృందం పర్యటించనున్నట్లు పార్టీ మందమర్రి మండల కార్యదర్శి దూలం శ్రీనివాస్ తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని 2014 ఎన్నికల్లో వాగ్దానం చేశారని, సంవత్సరాల తరబడి ఇళ్ల నిర్మాణం కొనసాగుతుందని, మూడో దఫా అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్న ఇంకా పేదలకు ఇల్లు పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. మందమర్రి మండల పరిధిలోని మందమర్రి పాలచెట్టు, రామకృష్ణాపూర్ ప్రభుత్వ స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, కొన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన మరికొన్ని ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. పూర్తయిన ఇండ్లను పేదలకు పంచుతారని మండలంలోని ఇళ్లు లేని పేద ప్రజలు గంపెడు ఆశతో ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయినా పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచడం లేదని, కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం లేదని ఆరోపించారు. వీటిని సిపిఎం జిల్లా, మండల కమిటీ నాయకులు త్వరలో పర్యటించి, డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు అండగా ఇన్సూరెన్స్ సదుపాయం

### పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి,మర్చి 19 (అక్షర వెలుగు):** మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామానికి చెందిన అలంపల్లి సుధాకర్ ఇటీవలే ప్రమాదవశాత్తు చనిపోవడం తో అతనికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా వర్తించింది. ఈ రోజు ఇందుకు సంబంధించి రూ. 2 లక్షల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందించిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూ. 2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com